Andhra Bhoomi

D- 27/10/17.

# మెట్రోరైల్ ప్రాజెక్టు పనులకు కితాబు

ఖైరతాబాద్, అక్టోబర్ 26: హైదరాబాద్ నగరానికే తలమానికం కానున్న మెట్రోరైల్ ప్రాజెక్టును గురువారం మెట్రో మ్యాన్ ఆఫ్ ఇండియా శ్రీధరన్ సందర్శించారు. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంలో ప్రధాన రవాణ వ్యవస్థగా దీనిని రూపొందించినట్టు హెచ్ ఎంఆర్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం రెండు కారిడార్లను ప్రయాణికుల కోసం అందుబాటులోకి తేనున్నట్టు చెప్పారు.

ఆయా కారిడార్ల వివరాలను మొత్తం స్టేషన్లు, స్టేషన్లలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఒక్కో స్టేషన్‌లో రైలు ఎంత సమయం ఆగుతుంది అనే అంశాలను శ్రీదరన్‌కు ఎండి వివరించారు. సాంకేతిక అంశాలపై అధికంగా దృష్టి సారించిన శ్రీధరన్.. రైళ్లు నడిచే విధానం, సిగ్నలింగ్ వ్యవస్థ తదితర అంశాలను క్షుణంగా పరిశీలించారు. అనంతరం మూడవ కారిడార్ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారని, వాటి మధ్య దూరం, స్టేషన్ల సంఖ్య విషయాలను తెలుసుకున్నారు. మెట్రో రాకతో సిటీ ముఖచిత్రం మారనుందని, ఆధునిక సౌకర్యాలతో రవాణ వ్యవస్థ అందుబాటులోకి వస్తుండటంతో ప్రజలు అతి తక్కువ సమయంలో తమ గమ్యస్థానాలకు చేరుకోగలుగుతారని చెప్పారు. పలు విషయాలను లోతుగా పరిశీలించిన శ్రీధరన్.. పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు.

### మెట్రోలో ఉచిత ప్రయాణ సౌకర్యం

### - హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధుల విజ్ఞప్తి

త్వరలో అందుబాటులోకి రానున్న మెట్రోరైల్‌లో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్‌ను హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కోరారు.

గురువారం క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజమౌళి చారి, విజయ్‌కుమార్ రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం అక్రిడేషన్లు కలిగిన జర్నలిస్టులకు రైల్వే, రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థలో ఇస్తున్న విధంగా సదుపాయాన్ని కల్పించాలని కోరారు.



చీఫ్ సెక్రెటరీ ఎస్‌పి సింగ్‌కు వినతి పత్రం అందిస్తున్న హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు